మరియు నేను అనేది సమాప్తి చేసుకోవటమే సమానత మరియు సంపూర్ణత. స్వప్నంలో కూడా నేను అనే భావన ఉండకూడదు. దీనినే అశ్వమేధ యజ్ఞంలో నాది అనే భావనను అంటే అశ్వాన్ని స్వాహా చేయటం అంటారు. ఇదే అంతిమ ఆహుతి. దీని ఆధారంగానే అంతిమ విజయీ నగాధా మ్రోగుతుంది. సంఘటన రూపంలో ఈ అంతిమ ఆహుతి యొక్క ధ్వనిని మనస్సుతో వెదజల్లండి. అప్పుడు పంచతత్వాలు కూడా అధికారులైన మీకు సఫలతా మాలలు వేస్తాయి. ఇప్పటి వరకు తత్వాలు కూడా అక్కడక్కడ సేవలో విఘ్న రూపంగా అవుతున్నాయి కానీ స్వాహా అంటే ఆహుతి అవ్వటంలో హారతి ఇస్తాయి. సంతోషం యొక్క బాజాలు మ్రోగిస్తాయి. సర్వాత్మలు తమ చాలాకాలం యొక్క కోరికలు పూర్తి అయిన కారణంగా మహిమ అనే గజ్జెలు కట్టుకుని నాట్యం చేస్తారు. అప్పుడే అంతిమ భక్తి సంస్కారం నిండుతుంది. ఇటువంటి భక్తి ఆత్మలకి, భక్తి యొక్క వరదానం ఇప్పుడు ఇష్ట దేవతలైన మీ ద్వారానే లభిస్తుంది. కొంతమందికి భక్తి ఆత్మగా అయ్యే వరదానం, కొంతమందికి ఆత్మ జ్ఞానిగా అయ్యే వరదానం, సర్వాత్మలకు ఇప్పుడే వరదానిగా అయ్యి వరదానం ఇస్తారు.సాకారంలో రాజ్యం చేసేవారికి రాజ్య పదవి యొక్క వరదానం ఇస్తారు. ఇలా వరదానీ మూర్తులుగా, కామధేనువులుగా అయ్యారా? ఏ ఆత్మ ఏది అడిగినా తథాస్తు అనాలి. ఇటువంటి ఆత్మలనే సదా సమీపం మరియు తోడుగా అంటారు.

**సదా ఈవిధంగా మహావీరులుగా, సదా కిరీటము, సింహాసనాధికారులకు, ప్రతి సెకను, ప్రతి సంకల్పంలో శ్రేష్ఠ త్యాగం ద్వారా శ్రేష్ఠ భాగ్యం తయారు చేసుకునేవారికి, ప్రతి అడుగులో బ్రహ్మాబాబాను అనుసరించేవారికి, సర్వ ఖజానాలతో సంపన్నంగా తరగని ఖజానాలతో సదా సంపూర్ణంగా ఉండేవారికి, సదా లక్ష్యం మరియు లక్షణాలు సంపూర్ణంగా ఉంచుకునేవారికి ఈ విధమైన సంపూర్ణ శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సమయం యొక్క పిలుపు....14-11-78

సమర్థ స్థితిలో స్థితులు చేసేవారు, సర్వ సమర్థవంతుడైన శివబాబా తన
గారాభమైన సంగమయుగీ సంతానంతో మాట్లాడుతున్నారు:-

సదా స్వయాన్ని ఉన్నతోన్నతమైన బాబా యొక్క డైరెక్ట్ ఈశ్వరీయ సంతానంగా భావిస్తూ సదా సమర్థ స్థితిలో స్థితులై ఉంటున్నారా? బాబా ఎలాగైతే సదా సమర్థుడో అలా బాబా సమానంగా సమర్థంగా అయ్యారా? వర్తమాన సమయ ప్రమాణంగా మీరు మొదటే సమయానికి ప్రతిజ్ఞ చేసారు కనుక సదా తయారుగా ఉండాలి, వ్యర్థఖాతా అనేది కేవలం నామ మాత్రంగా ఉండాలి. పిండిలో ఉప్పు అంత అని అంటారు కదా! వ్యర్థఖాతా అలా ఉండాలి. సమర్థ ఖాతా 99% ఉండాలి. అప్పుడు భవిష్యత్తులో వచ్చే 100% సతో ప్రధాన రాజ్యానికి అధికారిగా కాగలము. ఇప్పుడు భవిష్యరాజ్యం లేదా మీ రాజ్యం మిమ్మల్ని ఆహ్వానం చేస్తుంది. ఎవరిని ఆహ్వానం చేస్తుంది? సర్వగుణ సంపన్నులు, 16 కళా సంపూర్ణ ఆత్మలను ఆహ్వానిస్తుంది. సమయప్రమాణంగా వర్తమాన స్థితి యొక్క చార్ట్ తీసుకోండి. సమర్థం ఎంత? వ్యర్థం ఎంత? అని. సంకల్పం మరియు సమయం రెండింటి చార్ట్ పెట్టుకోండి. మొత్తం రోజంతటి దిన చర్యలో ఏ ఖాతా ఎక్కువగా ఉంటుంది! ఒకవేళ ఇప్పటి వరకు వ్యర్థ ఖాతా 50% లేదా 60% ఉంటే ఈవిధమైన ఫలితం


Created by Universal Document Converter

ఉన్నవారు ఏ సమయం యొక్క రాజ్యాధికారి అవుతారు? సత్యయుగం ఆదిలోనా, మధ్యలోనా? త్రేతాయుగం ఆదిలోనా? వర్తమాన సమయంలో ఎవరికైతే సమయం, సంకల్పంపై అధికారం ఉంటుందో వారే ఆదికాలం యొక్క విశ్వ రాజ్యాధికారిగా కాగలరు. ఇటువంటి అధికారి ఆత్మలే విశ్వంలోని ఆత్మల ద్వారా సతో ప్రధాన ఆదికాలంలో సర్వుల ద్వారా గౌరవం పొందగలరు.

మొదట స్వరాజ్యం ఉండాలి, తర్వాత విశ్వరాజ్యం. ఎవరైతే స్వయంపై రాజ్యం చేయలేరో వారు విశ్వరాజ్యాధికారిగా కూడా కాలేరు. అందువలన ఇప్పుడు స్వయాన్ని పరిశీలించుకోండి. అంతర్ముఖి అయ్యి స్వచింతనలో ఉండండి. ఆదిలో మొదటి రోజు యొక్క మొదటి పాఠం నేనెవరు? అలాగే మీ సంపూర్ణ స్థితిని అనుసరించి, శ్రేష్ఠ స్థితిని అనుసరించి, బాబా ద్వారా లభించిన బిరుదులు అనుసరించి నేనెవరు? అని ఇప్పుడు ఈ పాఠాన్ని పరిశీలించుకోండి. రోజంతటి స్థితి ద్వారా స్వయాన్ని తెలుసుకోగలరు. నేను ఆదికాల అధికారినా లేక  మధ్యకాల అధికారినా? అని. మన లక్ష్యం ఆదికాలం యొక్క అధికారిగా అవ్వటం అందువలన వర్తమాన సమయాన్ని సదా సమర్థవంతంగా చేసుకోండి. జ్ఞాన మననంతోపాటు మీ స్థితి యొక్క పరిశీలన కూడా అవసరం. ప్రతి రోజు జమ అయిన ఖాతాతో స్వయం సంతుష్టంగా ఉన్నారా లేక ఇప్పటి వరకు ఎంత చేయాలనుకున్నామో అంత చేయలేకపోతున్నాం అని అంటున్నారా? ఇప్పటి వరకు ఈ ఫలితం ఉండకూడదు. ఎవరైతే స్వయంతో సంతుష్టంగా ఉండరో వారు విశ్వంలోని ఆత్మలను సంతుష్టం చేసేవారిగా ఎలా అవుతారు? సత్యయుగం ఆదికాలంలో ఆత్మలే కాదు, ప్రకృతి కూడా సంతుష్టంగా ఉంటుంది. ఎందుకంటే సంపూర్ణంగా ఉంటాయి. అందువలన సంతుష్టమణులుగా అవ్వండి. ఇప్పుడు ఏం చేయాలో అర్థమైందా?

ఇప్పుడు సేవా సాధనాల అనుసరించి సేవ చేస్తున్నారు, సంలగ్నతతో చేస్తున్నారు, చాలా శ్రమ కూడా చేస్తున్నారు, ఉత్సాహ, ఉల్లాసాలతో చేస్తున్నారు కానీ విశ్వసేవతో పాటూ స్వసేవ కూడా ఉండాలి. విశ్వంపట్ల కూడా దయా హృదయులుగా మరియు స్వయం పట్ల కూడా దయాహృదయులుగా అవ్వండి. రెండు వెనువెంట ఉండాలి. సమయానికి సంపన్నం అయిపోతాము అని సమయం కోసం ఎదురుచూడకండి. ఇతరాత్మలకు  రేపు కాదు ఈరోజే, ఈ రోజు కూడా కాదు ఇప్పుడే చేయండి అని  చెప్తారు కదా!  అలాగే  సదా ఈ విషయంలో నేను తయారుగా ఉన్నానా? అని మొదట స్వయంతో మాట్లాడుకోండి. ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు అని సదా స్మృతి ఉంటుందా? ఇలా స్వయంతో ఆత్మిక సంభాషణ చేయండి. మంచిది. చాలా విన్నారు కానీ ఇప్పుడు వినే సమయం కాదు, చూపించే సమయం. బాబా ఒక్కొక్క రత్నాన్ని సంపన్నంగా మరియు సంపూర్ణంగా చూడాలనుకుంటున్నారు.

**ఈవిధంగా సైగతోనే అర్థం చేసుకునేవారికి, వినటం మరియు చేయటం సమానంగా ఉంచుకునేవారికి, సదా సమర్థుడైన బాబా యొక్క సమర్థస్మృతిలో ఉండేవారికి, సఫలతామూర్తులకు, శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter